



ఆ బిల్డింగ్ పాతదే. కింద పదిహేను గదులు ఉంటాయి. ఓ వైపు మేడ మీద ఆరు గదులున్నాయి. కింద చాలా గదులకి పైన పెంకు వేసి ఉంది. మెయిన్ రోడ్ వైపున్న గేటు ప్రధాన ప్రవేశద్వారం. గేట్లోకి ప్రవేశించగానే ఎడమవైపు గది హెడ్ మాస్టర్‌గారిది. పక్కనే గుమాస్తాల గది, సైన్స్ లేబరేటరీ, గేమ్సు గది. నాలుగు పక్కలా గదులు, వాటి మధ్య ఖాళీ స్థలంలో జాతిపిత గాంధీజీ విగ్రహం. పెద్ద ప్లే గ్రౌండ్. ఇంతకీ అదేవిటో ఈపాటికి అర్థమైవుంటుంది. అదేనండీ. అది ఓ హైస్కూలు. నాకు ఆ బిల్డింగ్... అహ కాదు, ఆ స్కూలంటే చాలా ఇష్టం. ఎందుకంటే నేను అక్కడే చదువుకున్నాను.

అప్పటి రోజులు గుర్తొస్తే మనస్సు వికలమవుతుంది. కళ్లు చెమరుస్తాయి. ఇప్పటికీ ఆ స్కూలులో ఏం ఉందో చెప్పగలను. గాంధీ బొమ్మకి కుడి పక్క తిలక్ హాలుండేది. ఎక్కువగా మీటింగులు, డిబేట్లు వగైరా అక్కడ జరిగేవి. మెయిన్ గేటు కాక స్కూలుకి రెండో వైపు ఆంజనేయ స్వామి గుడి. రోడ్డు వైపు మరో గేటుంది. ఓ మూల వాటర్ రూం ఉంది. ఓ చిన్న గదిలో ఓ పంతులుగారు వెంకయ్యగారు విద్యార్థులకి మంచినీళ్ళు అందించేవారు. అతడ్ని చూసి మేం జడుసుకునే వాళ్లం. తెల్లటి రొయ్య మీసాలు, పెద్ద బొట్టుతో మాంత్రికుడిలా ఉండేవారు.

రెండో గేటు పక్క ఎడమ వైపు ఓ హాలుంది. అందులో ఎం.టి. క్లాస్ జరిగేది. రాట్నం వడకడం వగైరా నేర్పేవారు. ఆ క్లాస్ లేకపోతే డ్రాయింగ్ క్లాస్ తీసుకునేవారు. నాకు, మా స్నేహితులకి ఈ రెండు క్లాస్‌లు బోరనిపించేవి.

ఎపుడు సెలవు మీద వచ్చినా నేను పని కట్టుకొని ఆ స్కూలుకి రెప్పవాల్చకుండా చూడ్డం,

దాని చుట్టు తిరిగి రావడం, ఏదో ఆలోచనలో మునిగిపోవడం చాలామందికి వింతగా అనిపించింది. నన్ను పిచ్చివాడిలా పరిగణించేవారు. బట్ ఐ డోంట్ కేర్. ఆ అనుభూతి అందరికి రాదు. నా స్నేహితులకి ఇది నచ్చదు.

"అక్కడికెందుకండీ! ఏదో పనున్నట్లు వెళ్తారు. ఏముందక్కడ చూడ్డానికి, కాళ్లు పీకుతాయి. అదేమన్నా గుడా?" అని వెక్కిరించారు.

గుడే. అంతశ్చక్షువులతో చూస్తేగాని దాని పవిత్రత తెలియదు. దీని చుట్టూ ప్రదక్షిణ చేస్తేగాని నాకు నిద్రపట్టదు"

నాకు మిల్టన్ మహా కవి గుర్తుచ్చేడు. "మంచయినా, చెడ్డయినా మన దృష్టి మీద ఆధారపడి ఉంటుంది" ఎంత చక్కగా చెప్పాడు. నిజమే. నాకు ఆ స్కూలు ఓ అపురూపం. నాక్కనిపించేది దాని బాహ్య సౌందర్యం కాదు. ఆనాటి ఉపాధ్యాయులను, సహోధ్యాయులను ఎలా మరచిపోగలను? అది ఓ దేవాలయం. కనిపించే దేవుళ్లు అడక్కుండానే వరాలిచ్చే దేవాలయం.

స్కూలు ప్లేగ్రౌండ్ దాటి కాస్త దూరం వెళ్తే గలగల పారే నాగావళి. క్లాసులు ఎగ్గొట్టి స్నానం చేయడం ఓ సరదా. మా స్కూలు కాంపౌండ్ అవతల మెయిన్ రోడ్డు. మా క్లాస్ గది కిటికీలు ఆ వైపు తెరచివుండేవి. క్లాస్ అవుతుంటే రోడ్డు మీద సందడే కాక ప్రక్కనే ఉన్న "బెంగుళూర్ హోటల్ నుండి "ఒక దోసె" అని సర్వర్ల అరుపులు వినిపించేవి. అంతేనా? రకరకాల టిఫిన్ల కమ్మని వాసనలు నాసికాపుటాల్ని తాకేది. నాకు పాఠం మీద ధ్యాస ఉండేది కాదు. సైన్సు మేష్టర్‌గారు బోర్డు మీద ఏదో బొమ్మ వేస్తు నా అవస్థ చూసి ఆ బొమ్మ గురించి అడిగారు. "రవ్వదోసె" అన్నాను. క్లాసంతా నవ్వులతో ప్రతిధ్వనించింది.

మా హెడ్‌మాస్టర్ గారు నరసింహం నిజంగా ఉగ్రనరసింహమూర్తే. కాని పాఠం చక్కగా చెప్పేవారు. నిజాయితీకి, తెలివితేటలకి, క్రమశిక్షణకి ప్రాధాన్యత నిచ్చేవారు. తయితే తులసివనంలో గంజాయి మొక్కల్లాగ మా క్లాసులో నలుగురైదుగురు అల్లరి విద్యార్థులుండేవారు. అమ్మాయిలను అసభ్య పదజాలంతో ఏడిపించడం, మేష్టర్లను ఆటపట్టించడం, క్లాసులు ఎగ్గొట్టడమే కాక మిగతావారిని ఇబ్బందులకు గురి చేయడం వీరి పని. ఈ కోవకి చెందిన వారిలో ముఖ్యంగా ఇద్దరిని మరచిపోలేను. ధర్మారావు, జోసఫ్. వీరిలో జోసఫ్ మరీ దూకుడుగా ప్రవర్తించేవాడు. లెక్కల మాష్టార్‌గారికి ఏదో జబ్బు చేత మెడపైకి లేచేది కాదు. ఈ ప్రబుద్ధుడు ఆ మేష్టర్‌గారిని వెనక నుండి తలమీద కొట్టేవాడు. నాకు చాలా బాధనిపించింది.

"ఒరేయ్, మహాపాపంరా. ఆయన మన గురువు" అన్నాను. వాడు ఇంకా రెచ్చిపోయి "నా ఇష్టం రా" అన్నాడు.

"అది కాదురా జోసఫ్. మానవత్వం మరచిపోయి ప్రవర్తించకూడదు." నా మాటలు వాడికి రుచించలేదు.

"ఒరే, నోరుముయ్యరా, బతకలేక బడి పంతులుగా ఉన్న ఆడికి నువ్వు సపోర్టుగ మాట్లాడతావేంట్రా?" అన్నాడు.

వాడి అజ్ఞానికి, మూర్ఖత్వానికి కించిత్ కోపం కలిగినా నిగ్రహించుకొని "హు పొరపాటు. బతకలేక బడిపంతులు కాదురా. బడిపంతులు లేక మనకి బతుకులేదురా. మన భావి జీవితాలకు వెలుగునిచ్చేది ఈ పంతుళ్లేరా" అన్నాను. కాని నేను చెప్పినది వాడి బుర్రకెక్కలేదు. భర్తృహరి అన్నట్లు "చేరి మూర్ఖుల మనస్సు రంజింపరాదు" నిజం అని ప్రత్యక్షంగా తెలిసింది. జోసఫ్ క్రమశిక్షణకు ప్రాణమిచ్చే డబ్బున్న ఓ తండ్రికి కొడుకు "పండిత పుత్ర శుంఠ" అన్న విధంగా తయారయ్యాడు జోసఫ్. తండ్రి తగుమనిషయితే తనయుడు తగువుల మనిషి. రౌడీ అనే ముద్ర వేయించుకున్నాడు. నా మంచి మాటలు వాడి అహాన్ని రెచ్చగొట్టాయి. ఆవేశాన్ని అధికం చేశాయి. ఫలితం! నన్ను కొట్టడం, దుర్భాషలాడటం జరిగాయి.

పబ్లిక్ పరీక్షలవుతున్నాయి. నేను, జోసఫ్ ఒకే రూంలో పడ్డాం. అందరం పరీక్ష రాస్తున్నాం. ఇన్విజిలేటర్ అటు ఇటూ తిరుగుతూ తన విద్యుక్తధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. జోసఫ్ జేబులో నుండి కాగితం తీశాడు. ఇన్విజిలేటర్ చక చక వచ్చాడు.

"మిస్టర్! గెటప్. ఆ కాగితం ఇలా తే" అన్నాడు.

"మేష్టరూ! నా జోలికి రాకండి" అన్నాడు జోసఫ్.

"నో. నీ విషయం రిపోర్ట్ చేస్తాను" అని పేపర్ లాక్కోబోయాడు.

జోసఫ్ కోపం అవధులు దాటింది. అందరం ఆత్రుతగా చూస్తున్నాం. రాయడం ఆపేసి ఈరోజు ఈ మేష్టర్‌గారి పని సరి అని జాలిగా చూడసాగేం.

అంతే, కన్ను మూసి తెరిచేలోగా జోసఫ్ జేబులో నుండి కత్తి తీసి బెంచీకి గుచ్చి "నేను మంచోడ్ని కాను. ఈసారి పరీక్ష పాసవకపోతే మా నాన్న ఊరుకోడు. చదివి పాసవడం నా వల్ల కాదు" అన్నాడు.

పాపం ఏంచేస్తాడా బడిపంతులు. బతికుంటే బలుసాకు తినొచ్చని కిమ్మనకుండా ఉండిపోయాడు. నా మనస్సు వికలమైపోయింది.





## అనుమానమే!

నాకు రావలసినంత పేరు ఎలాగూ వచ్చేసింది. కావలసినంత డబ్బూ సంపాదించేశాను. ఇప్పుడు సంపాదించవలసింది కెరీర్‌కి ప్రతిష్ఠాత్మకమైన అవార్డులూ, రివార్డులూ. అందుకే శ్యామ్ బెనగళ్ దర్శకత్వంలో సినిమా చేయాలనుకొంటున్నాను. అంటూ శ్యామ్‌తో మంతనాలు సాగిస్తున్నాడు గోవిందా. అయితే రాతిని రత్నంగా మలిచే 'శ్యామ్' పాపులారిటీ వున్న హీరోతో సినిమా చేస్తాడా? చేయడా? అన్నది అనుమానమే!



జోసఫ్‌తో సహా అతని రౌడీ బ్యాచ్ పరీక్ష తప్పిందని వేరే చెప్పక్కర్లేదు.

టీచర్ పూర్ క్రీచర్ కాదని, మన జీవితాలు మలిచే మహానుభావులని నీకెప్పుడు తెలుస్తుందిరా! అనుకున్నాను.

* * *

విద్యార్థి దశలో జోసఫ్ ఏనాడు నన్ను పలకరించలేదు. సవ్యంగ మాట్లాడలేదు. జోసఫ్ తండ్రి చనిపోయాడు. ఓసారి నేను పెద్ద పోస్టాఫీస్ పక్కనుండి వస్తున్నాను. ఎదురుగ ఓ రిక్షా వస్తోంది. నేను పక్కకి తప్పుకున్నాను. ఆ రిక్షా నా పక్కనే ఆగేసరికి చూశాను. ఆ ముఖం బాగా పరిచయమున్న ముఖంలా ఉంది. జోసఫ్‌లా ఉన్నాడే. ఏంటిలా ఆయిపోయాడు. ఆ ముఖంలో ఆ కళ లేదు. ఆనాటి కరుకుదనం లేదు. అన్నిటికంటే ఆశ్చర్యం ఏమంటే జోసఫ్ రిక్షా దిగి గబుక్కున నా చేతులు పట్టి వల వల ఏడ్చాడు. నాకు మతిపోయింది. అయినా ఏం మాట్లాడితే ఏమో!

"ఒరే మురళీ ఏంటలా చూస్తున్నావు. నేనేరా. చాలా జబ్బు పడిపోయాను. ఎలావున్నావు? ఏం చేస్తున్నావు" అడిగాడు.

నేను చెప్పాను. "పోన్లేరా. నిన్ను చాలా అవమానించాను, బాధించాను. మేష్టర్లని అల్లరి పెట్టాను. ఒరే మురళీ, నువ్వు చాలా మంచోడివిరా. నా పాపానికి శిక్ష అనుభవిస్తున్నాను." నా గుండె కరిగిపోయింది. కర్రవంక పొయ్యి తీరుస్తుంది. కాలం ఎలాంటివార్నయినా వంచేస్తుంది.

నాకు భగవద్గీతలో శ్లోకం గుర్తొచ్చింది. దానర్థం, మనో నిగ్రహం లేనివాడికి ఆత్మ వివేకం కాని, ఆత్మ చింతన కాని అలవడవు. అలాంటి వాడికి మనశ్శాంతి ఉండదు. మనశ్శాంతి లేనివాడికి సుఖం మృగ్యం.

"పోన్లే జోసఫ్! పశ్చాత్తాపానికి మించిన శిక్ష లేదు. ఇపుడు నువ్వు పునీతుడవయ్యావు. ఆ ఏసు నిన్ను కాపాడతాడు" అన్నాను.

"లేదురా. ఆ ఏసు ప్రభువు నన్ను క్షమించడు. అంతా అయిపోయింది. నేను బతికుంటే మళ్లీ కలుస్తాను. కాని నాకు నమ్మకం లేదు. వస్తాన్రా" రిక్షా ముందుకు సాగిపోయింది.

నా మనస్సు కల్లోల కడవిలా ఉంది. వాడిలో రియలైజేషన్ వచ్చేసరికి జీవితపు ఆఖరిక్షణాల్లోకి ప్రవేశించాడు. నా మనస్సు చాలా సున్నితం. చిత్రమో, విధినిర్ణయమోగాని పట్టుమని పదిహేను రోజులు గడిచాయో లేదో జోసఫ్ చనిపోయాడనే వార్త నన్ను కుదిపేసింది. ఎలాంటి వాడైనా గాని, వాడు నా బాల్య మిత్రుడు. "మే హిజ్ సోల్ రెస్ట్ యిన్ పీస్" అనుకుని నిట్టూర్చాను.

* * *

ఆ రోజులే వేరు. మా ఇల్లు ఏటి పక్కనే. స్కూలయిపోయాక సాయంత్రం ఏటి దిబ్బల మీదికి పోయి ఆడుకునే వాళ్లం. మాది దొంగ ఏరు. ఉన్న పళంగా ఉధృతంగా వచ్చేస్తుంది. ఓరోజు మేం కబాడీ ఆడుతున్నాం. హఠాత్తుగా ఏరు వరదలా వచ్చేసింది. అంతా తలో దిక్కు పరిగెత్తారు. నేను చిన్నవాడ్ని. ఎటుపోవాలో తెలియక ఏడుపు మొదలెట్టాను. మాలో ఒకతను ఒడ్డు, పొడుగు కలిగి స్పోర్ట్స్ మన్‌లా ఉంటాడు. అతని పేరు శ్రీకాంత్. నన్ను అమాంతం భుజాల మీద మోసుకొని ఏరు దాటించాడు. ఆ సంఘటన నా గుండెపై చెరగని ముద్ర వేసింది. ఆ సమయంలో అతను నాకు మహాబల సంపన్నుడయిన హనుమంతుడు అనిపించాడు.

## అస్థిత్వం

ప్రియ నేస్తమా!
కొలను గట్టున గరిక పూవులా పూచిన నేను
కలువ కన్నియవైన నీ స్వచ్ఛ సాంగత్యాన్ని
ఆశించడం, ఆశ్చర్యంగా వుంది కదూ?!
ఇందుకు కారణం తెలుసా?!

ఏ పాటి అస్థిత్వం ఎరుగని నేను
నీ సహచర్యంతో
రామపాదం సోకి నాతియైన రాతిలా
పునీతనవ్వాలని నా కోరిక.
మిత్రమా...
నీ కనురేకల మీద
మలినమెరుగని మంచు బిందువులు
బాల భానుని కిరణాలలో మెరిసిపోతూ,
స్వార్థమానవుని ఆదుకోమని
ఆ పరమాత్ముని ప్రార్థించడం
నీ నిర్మల హృదయానికి
నిశ్శబ్ద నిదర్శనం.

**- డాక్టర్ ప్రసాద్ కల్లూరి**

సెక్రటేరియట్‌లో పనిచేస్తున్న నేను ఓరోజు ఓ ఫ్రెండ్‌ని కలియడానికి హోటల్ అన్నపూర్ణకి వెళ్లాను. గుమ్మంలో ఫుల్ పోలీస్ యూనిఫాంలో ఉన్న ఓ వ్యక్తి కనిపించాడు. ఠక్కున చిన్నప్పుడు నన్ను ఏరు దాటించిన శ్రీకాంత్ గుర్తొచ్చాడు. ఆయన కెదురుగా వెళ్లి విష్ చేశాను.

"ఎక్స్క్యూజ్‌మీ సార్, మీ పేరు శ్రీకాంత్ కదా!"

అతను అదోలా చూసి "యస్, సోవాట్, హు ఆర్ యూ?"

పోలీస్ ధర్మం బుస్‌మంది.

నేను చిన్నగా నవ్వి "మీరు ఓసారి ఏటి వరద నుండి నన్ను భుజాల మీద మోసుకొని కాపాడారు. గుర్తుందా సార్?" అని మా ఊరి పేరు వివరాలు చెప్పాను.


అతను ఫ్లాట్ అయిపోయాడు.

ముఖం నిండా నవ్వు పులుముకొని నన్ను కౌగలించుకొని "పెంటాస్టిక్! నేను ఎస్.పి.ని. నన్ను మీరు అడిగిన తీరు కాస్త చికాకనిపించినా ఇప్పుడు సంతోషంగా ఉంది. మీ జ్ఞాపకశక్తి అద్భుతం, చక్కగా వర్ణించి చెప్పారు" అని కాసేపు ముచ్చటించాక ఇద్దరం కాఫీ తాగి విడిపోయాం.

* * *

సాయంత్రం ఇంకా దీపాలు పెట్టలేదు. బ్రిడ్జి మీద కూర్చొని గలగలపారే నాగావళిని, ఆ గలగలలో వినవచ్చే సంగీతం వింటూ, కోటీశ్వర స్వామి ఆలయంలో గంటలు వింటూ చల్లగాలిని పీలుస్తూ, పరవశించి పరిసరాలు చూస్తున్నాను. నాకు కాస్త దూరంలో ఇద్దరు కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

"పాపం ఆ పేద బ్రాహ్మణుడు మేస్టరు పని చేసి రిటైరయ్యాడు. ఉదయం వరకు బాగానే ఉన్నాడు. అయితే కూతురి పెళ్లి చేయలేక దిగులుతో మంచం పట్టాడు. ఇద్దరు కొడుకు లున్నారు. తండ్రిని సరిగ్గా చూడరు. కూతురి అవస్థ





# తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించిన 20 గంటలలోనే తెల్ల మచ్చలు తగ్గుముఖం పట్టి చర్మం అసలు రంగుకు రావడం ప్రారంభిస్తుంది. మీ వ్యాధి పూర్తి వివరాలు వ్రాసి ఒక పాకెట్ మందును ఉచితంగా పొందండి.

**జుట్టు నెరసిపోవడం, రాలిపోవడం, బట్టతల సమస్యలకు మావద్ద మందు ఉచితంగా లభిస్తుంది.**

మా ఆయుర్వేద మందు మూలంగా జుట్టు రాలడం, చుండ్రు, బట్టతల, జుట్టు నిర్జీవమైపోవడం, దురద మొదలైన సమస్యలు పూర్తిగా తొలగి జుట్టు సహజసిద్ధమైన అందంతో పువ్వువంటి సున్నితత్వంతో సౌందర్యంగా మారిపోతుంది. పైగా బుద్ధిని జ్ఞాపకశక్తినీ పెంపొందించి కళ్ళకు చల్లదనం ఇస్తుంది. మా మందు వల్ల రియాక్షన్ గాని సైడు ఎఫక్టుగాని ఉండవు. మొదట మా మందు పరీక్షార్థం 15 రోజులకు ఉచితంగా ఇవ్వబడును. ఈమందు పొందుటకు ఆడ మగ వయస్సు మొదలైన వివరాలు తెలియజేయాలి.

## కడుపునొప్పికి చికిత్స

మా మందు ఉపయోగిస్తే కడుపులో గ్యాస్, అజీర్ణం, పుల్ల తేన్పులు, ఎక్కిళ్ళు, మలబద్ధకం, ఆకలి లేకపోవడం, వాయుబంధనం, గుండె మంట, నిద్రలేమి, గుండెపోటు మొదలైన సమస్యలు తీరి ఆరోగ్యంగా ఉండవచ్చు.

మీరు ఏదైనా మనఃక్లేశంతో బాధపడుతున్నారా? చింతించకండి. వెంటనే మా


**Add : Gaya Ayurved Bhavan (V5)**
**P.O. Katri Sarai (Gaya), 805 105**

**పూర్తిగా విలక్షణమైన రీతిలో మీ కోరికలను నెరవేర్చే అద్భుతమైన సిద్ధ ఉంగరం ఉచితం**



ఆశ్రమం ఉంగరం ధరిస్తే లేక మీవద్ద ఉంచుకుంటే మీరు కోరుకునే ఆడ /మగ హృదయాన్ని హరించడం, ఎవరిపేరు ఉచ్చరిస్తే వారు ఎంతటి కఠిన హృదయం కలవారైనా మీ కాళ్ళపై పడడం మీ కోరికలన్నీ నెరవేర్చడం జరుగుతుంది. వ్యాపారంలో లాభం, పరీక్షలలో ఉత్తీర్ణత, మీ మనస్సుకు నచ్చిన విధంగా వివాహం, సంతానభాగ్యం, లాటరీ తగలడం వంటివి తథ్యం. ఇంట్లో మనస్పర్థలు, అనారోగ్యంనుంచి, అప్పులు మొదలైన బాధలనుంచి విముక్తి, అనుకూలమైన ఆరోగ్యం, మంచి జ్ఞాపకశక్తి ఉన్నతపదవి, కోర్టుకేసులో అనుకూలమైన తీర్పురావడం, పోగొట్టుకున్న వస్తువులు లభించడం, ఇంట్లో సుఖసంతోషాలు పెంపొంది తలపెట్టిన అన్ని కార్యాలలో జయం సాధించగలరు. ఈ అద్భుతమైన సిద్ధ ఉంగరాన్ని మా ఆశ్రమంలో యాగం సందర్భంగా కొన్ని రోజులు ఉచితంగా పంపించబడుతుంది. ఆశక్తి గలవారు తమపేరు, చిరునామాలతో 1 నుండి 9 లోపల ఏదైనా ఒక సంఖ్యను మరచిపోకుండావ్రాసి క్రింది చిరునామాకు పంపించండి.

**SADHANA BHAVAN (S-18)**
**P.O. Katri Sarai (Gaya), Pin : 805 105**



**నా డ్రీమ్ గర్ల్**

అసలు నాకు డ్రీమ్స్ రావు. డ్రీమ్ గర్ల్ ఏం వుంటుంది? అంటే మీకు నచ్చిన అమ్మాయి అని అడగండి చెప్తాను. నాకు నచ్చిన అమ్మాయి అంటే అందంగా వుండాలి. ఆకర్షణీయంగా వుండాలి. నన్ను అందలం ఎక్కించే స్థితి స్తోమతలను కలిగి వుండాలి అని అనుకోను...నన్ను అర్థం చేసుకోగలిగిందై వుంటే చాలు. ఆమె నా డ్రీమ్ గర్ల్. ఆమెతోనే జీవితాన్ని పంచుకోడానికి ప్రయత్నిస్తాను. ఇంత వరకూ నా ఫ్రెండ్స్ మాటంటారా? ఫ్రెండ్స్‌ని కల్లోకి రానివ్వను. కార్లూ షికార్లకే పరిమితం? అంతవరకే! అంటున్నాడు ఫర్దీన్‌ఖాన్.

చూడలేక, ఆమె భవిష్యత్ ఊహించలేక, అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడు. అంతేకాదు. ఆ కూతురికి కూడా విషమిచ్చాడు. అదిగో ఆ వెళ్లేది ఆ జంట శవాలే" అన్నాడొకాయన.

గతుక్కుమన్నాను. ఎంత ఘోరం! ఉండలేక ఆ మేష్టరుగారి పేరడిగాను.

"కుమారశాస్త్రి!" నా గుండెలో డైనమైట్లు పేలాయి.

"అతను మీకు తెలుసా?" అడిగాడు ఆ వ్యక్తి.

"ఆయన వద్ద చదువుకున్న వారిలో ఒకడ్ని. మరి అతని భార్య....?" సందేహంగా అడిగాను.

"ఆవిడపోయి ఏడా దయింది."

గబగబ బ్రిడ్జి దిగి ఆ శవయాత్ర దిశగా వెళ్లాను. నా మదిలో జోసఫ్ మెదిలాడు. ఎందుకంటే ఆ జోసఫ్ కొట్టిన గురువు ఈయనే. నేను పరుగున వెళ్లి, నాకు విద్యాబుద్ధులు గరపిన, చితినెక్కిన నా గురువుకి శ్రద్ధాంజలి ఘటించి కన్నీటితో ఆ మహనీయుని పాదాలు కడిగి నిలబడి పరిసరాలు చూశాను.

అంతవరకు రమణీయ ప్రకృతిగా, అందాల దృశ్యంగా కనిపించిన ఆ ప్రదేశం పరమ వికృతంగా కనిపించింది. ఆ స్మశాన వాటికే మా తండ్రి గారిని, తల్లిని కూడా తనలో ఇముడ్చుకుంది. తన తల్లి, తండ్రి, గురువు ఒకరేమిటి? ఎందరు అభాగ్యులను, ఆత్మీయులను అక్కున చేర్చుకుందో!

❀